20309001

తమ జీవితంబులు త్యాగంబు గావించు
ధర్మాత్ములుందురు ధరణియందు.
పరుల సౌఖ్యముగోరి బలియైన వారలు
నుందురు యీ కాలమందు కూడ
కలనైన యిలలోని సుఖముల నెపుడు
కలువరింపని వారు కలరు జగతి.
కాని దేహేంద్రియ ములరికట్టి నిలిపి
మనసు నంతర్ముఖము చేసి యనవరతము
నిశ్చల సమాధి చిత్తుడై నిలచి నేడు
సత్యసేవలు గావించు వారు గలరె!
స్వర్గమనగ వేరు సురలోకమున లేదు
నరుల లోకమందె అమరియుండు
సద్గుణంబు కల్గి సరియైన నడతున్న
స్వర్గమేల యిడియె స్వర్గమగును.

ప్రేమ స్వరూపులారా!

(1) మానవులు జగత్తులో అన్నియు తెలుసుకొనుటకై అనేక ప్రయత్నములు చేస్తున్నారు. కానీ తనను తాను తెలుసుకొనుటకు తగిన ప్రయత్నము చేయటం లేదు. అన్నితెలుసుకొనుటకుఅపూర్వమైన కాలము అనేక విధములుగా ఉపయోగించు చున్నారుగాని తనను తాను తెలుసుకొనుటకు కాలము అతనికి చిక్కుటలేదు. ఎంత చదువులు చదివినా, ఎంతటి మేధాశక్తి వుండినా ఎట్టి పదవుల నేలినా, ఎంతటి ఐశ్వర్యవంతుడైనా తనను తాను తెలుసుకొనక శాంతిసుఖములు లభ్యము కావు.

అరువది నాలుగు విద్యలు
అరుదారుగ నేర్చినట్టి ఆ నారదుడు
నిరవధిక శాంతి కనుగాని
పరమానందంబు తాను పొందగలేడే.

ఒకటి కాదు రెండు కాదు అరువది నాలుగు విద్యలు నేర్చిన నారదుడు కూడను తనను తాను తెలుసుకొన లేకపోవుట చేత అశాంతికి గురియై అసుఖములను అనుభవించుచు అనేక విధములుగా తన జీవితమును అశాంతిలో గడుపుతూ వచ్చాడు.

ఒకనాడు సనత్కుమారుని దగ్గరకు వచ్చి 'సనత్కుమారా! నా అశాంతికి కారణమేమిటో తెలపుమని అశాంతిని నిర్మూలము గావించుమని ప్రార్థించాడు. 'నారదా! నీయొక్క యోగ్యత ఏమిటో తెలపుమని అడిగాడు సనత్కుమారుడు. నారదుడు చెప్పాడు 'నాలుగు వేదములు, వేదాంగములు, ఆరుశాస్త్రములు, శాస్త్రాంగములు, గోకర్ణ, గజకర్ణ ఇత్యాది అరువది నాలుగు విద్యలు తెలిసినవాడను' అన్నాడు. సనత్కుమారుడు తనలో తాను నవ్వుకొని ఇవా నీ అర్హతలు నారదా! నిన్ను నీవు తెలుసుకొనక ఎన్ని విద్యలు నేర్చి ఏమి ఫలము?

ఎన్ని విద్యలు నేర్చియు ఏమి ఫలము?
తన్నుసట వ్రాత తప్పింప నెవరి తరము
చెట్టుకాలము తనదరి జేరనేని
ఎండ బారును బుద్ధులు బెండుబారు.

నారదుడు సామాన్యుడు కాదు. వామనావతారమును ధరించిన విష్ణుమూర్తి బలిచక్రవర్తిని ఉద్ధరించే నిమిత్తమై వచ్చినప్పుడు బలిచక్రవర్తిని మూడడుగులు దానము కోరాడు. బలిచక్రవర్తి మూడడుగులు దానము ఇచ్చాడు. ఒకపాదముచేత భూలోకమును, రెండవ పాదము చేత ఆకాశమును ఆక్రమించుకున్నాడు విష్ణుమూర్తి. ఇట్టి విష్ణుమూర్తి యొక్క విశాలత్వమును దివ్యత్వమును పవిత్రతను విశ్వవిరాట్ స్వరూపాన్ని దర్శించిన బ్రహ్మ అతని పాదములు కడగాలని ఆశించాడు. ఆకాశమందున్న పాదములు కడగాలంటే నీరు కావాలి. ఆ నీరును తెచ్చే నిమిత్తమై బ్రహ్మ సంకల్పించుకున్నాడు మనస్సునందు. అప్పుడే ఒక వ్యక్తి క్రిందకు దిగాడు. బ్రహ్మ సంకల్పము చేత ఆవిర్భవించిన వాడు కనుకనే అతనికి బ్రహ్మమానసపుత్రుడు అని పేరు వచ్చింది. అతను వచ్చినది దేనికోసం. నీరు తెచ్చే నిమిత్తము ఆవిర్భవించాడు. నీరు తెచ్చి ఇచ్చినవాడు కనుకనే అతనికి నారద అని పేరు వచ్చింది. న-నీరు దద ఇచ్చినవాడు. నారద అనగా నీరును తెచ్చినవాడని అర్థము.

2 అట్టి నారదుడు బలిచక్రవర్తి కాలమునందే అవతరించినవాడు. అట్టి బ్రహ్మమానస పుత్రుడైన నారదుడే మానసిక శాంతిని కోల్పోయినాడు. ఈ శాంతిని కోల్పోవుటకు కారణము ఏమిటి? నిరంతరము హరినామ కీర్తన గావించుచూ వచ్చాడు నారదుడు. అతనికి లోకసంబంధమైన వాంఛలే మాత్రము కనుపించవేదు. లోకకళ్యాణ నిమిత్తము, సత్సంపత్తి నిమిత్తము, సన్మార్గ ప్రబోధ నిమిత్తము సంకల్పించిన బ్రహ్మ నారదుని వివాహమాడమని కోరాడు. నిరంతరము హరినామ సంకీర్తనమునందు ఆనందములో తేలియాడుచున్నట్టి నాకు ఈ బంధనమేమిటి? పితా! నీవు ఏ ఆజ్ఞ ఇచ్చినప్పటికిని నేను శిరసావహింతునుగాని ఈ సంసార

రాజ్యభారము నేను భరించుటకు అంగీకరించను' అన్నాడు. ఆజ్ఞను అంగీకరించక పితామహుడైన బ్రహ్మను ఎదిరించటం సాధ్యమవుతుందా? ఇదియే యీనాడు మానవునియందు గలిగిన అశాంతికి మూలకారణం. కోర్కెలు కావాలగాని దేవుని ఆజ్ఞ యేమాత్రము నడచుకొనుటకు సంసిద్ధముగా లేరు. భగవంతుడా నీవే నా సర్వస్వము అని ప్రార్థించుచున్నారేగాని సర్వస్వమైన భగవంతుని ఆజ్ఞ నెంతవరకు నడచుకొనగలుగుతున్నారు? భవరోగములో కృంగిపోతున్న మానవునకు భగవన్నామము ఔషధమే. ఇట్టి ఔషధము సేవించిన వ్యక్తి పథ్యమును కూడను పాటించాలి. ఆ పథ్యమే ఆజ్ఞ. ఈనాటి మానవుడు ఔషధము సేవిస్తే పథ్యము విసర్జిస్తున్నాడు. పథ్యము సేవిస్తే ఔషధము విసర్జిస్తున్నాడు. కనుకనే యీనాటి మానవుడు యీ అశాంతి రోగములో పీడింపబడుతున్నాడు. ఇక్కడ భగవంతుడే ఔషధము. భగవంతుని ఆజ్ఞయే పథ్యము. ఔషధము సేవిస్తూ పథ్యమును పాటించినప్పుడే నీకు అశాంతి దూరమైపోతుంది. కనుకనే యీనాటి మానవుడు అంతో యింతో అశాంతిలో కృంగిపోతున్నాడు. కుమిలిపోతున్నాడు. కూలిపోతున్నాడు. దీనికి కారణము యిదియే. భగవంతుని ఆశిస్తున్నారు. భగవంతుని ఆజ్ఞను ల్లఘింస్తున్నారు. ఆనాటి నారదుడు నారాయణా స్మరణ గావించుచున్నప్పటికి యీ అశాంతికి కారణమేమనగా బ్రహ్మ యొక్క శాపమే. నా ఆజ్ఞను పాటించటంలేదు కనుకనే నీవు అశాంతికి గురియౌతున్నావు అన్నాడు

అదియే సనత్కుమారుడు బోధించిన బోధలు. 'నారదా! వేదవేదాంగములు అభ్యసించినప్పటికి, శాస్త్రములు పఠించినప్పటికి, దాన ధర్మాది క్రతువులు ఆచరించినప్పటికిని, యజ్ఞయాగాది పుణ్యకార్యములు చేసినప్పటికిని నిన్ను నీవు తెలుసుకొనక మనశ్శాంతిని పొందలేవు. రామ కృష్ణాది అవతారములు పూజించినప్పటికి భజించినప్పటికి ఎన్నివిధములైన ప్రార్థనలు సలిపినప్పటికి తనను తాను తెలుసుకొనక నిజమైన ఆనందము అతనికి లభ్యము కాదు. ముక్తి నిమిత్తమై మానవుడు అనేక విధములైన సాధనలు సలుపుతున్నాడు.

ముక్తికోరి నరుడు ముక్కోటి దేవతల్
పూజ సల్పుగాని పొందలేడు
తనదు లోని అహము తా చంపుకొన్నచో
ముక్తి యిలలోనె ముక్తి కాదె.

కనుక నారదా! ఎన్ని గ్రంథములు పఠించినప్పటికిని యివి కేవలము భుక్తిని అందించునవే గాని ముక్తిని అందించవు. లౌకికమైన గౌరవ మర్యాదలను, కీర్తి ప్రతిష్ఠలను అందించునే గాని ముక్తిని అందించలేవు. కేవలము శాస్త్రము. శస్త్రము. శాస్త్రము. ఈ శాస్త్రమనేది దట్టమైన భయంకరమైన అరణ్యము. దానిలో అనేక శబ్దములుంటున్నాయి. అనేక విధములైన అర్థములుంటున్నాయి. ఏ అర్థము సరియైనదో ఏ అర్థము

సరియైనది కాదో గుర్తించటం చాలా కష్టము. అరణ్యములో దారి తప్పినవాడు స్వస్థానము చేరటం మహా దుర్లభము. కనుక శాస్త్రమని శాస్త్రపరిచయము గావించుకున్న మాత్రమున నీ యొక్క హృదయము పరిశుద్ధము కాదు. నీ హృదయము పరిశుద్ధము కావలెనన్న

భజగోవిందం భజగోవిందం గోవిందం భజ మూఢమతే

సంప్రాప్తే సన్నిహితే కాలే నహి నహి రక్షతి డుకృఞ్ కరణే.

పూర్వకాలమందు మానవులు పరిశుద్ధ హృదయులై స్వార్థ రహితులై అప్పుడప్పుడు పెద్దలను దర్శించి వారి బోధలను శ్రవణము చేసి దాని ఆచరించి తరించెడివారు. కాని కాలము గడచిన కొలది యుగములు మారిన కొలది మానవుని యొక్క ప్రభావములు, సంకల్పములు స్వార్థ స్వప్రయోజనముల క్రింద నిరూపిస్తూ వచ్చాయి. ఏది చేసినా స్వార్థమే. ఈ స్వార్థము నందు మునిగిన మానవులకు పెద్దలను దర్శించే అవకాశము వారికి దొరకలేదు. ఏదో అదృష్టవశాత్తు దొరికినప్పటికి వారియొక్క బోధనలు వినటం లేదు. ఏదో ప్రారబ్ధ వశాత్తు వారి బోధనలు వినినప్పటికిని ఆచరించుటలేదు. కనుకనే మానవుడు అన్నిరంగములందు అన్ని సుఖములుండినప్పటికిని శాంతిని మాత్రము పొందలేక పోతున్నాడు. శాంతి లేని వానికి సౌఖ్యమెక్కడిది. కనుక శాంతి మానవునికి ప్రధానమైన సూత్రము. ఇట్టి శాంతి తనను తాను గుర్తించుకున్నప్పుడే మనకు లభ్యమవుతుంది గాని కేవలము ఎన్ని రకములైన సాధనలు సలిపినప్పటికిని తాత్కాలికమైన తృప్తి కలుగవచ్చు. ఈనాటి మానవుని యొక్క వాంఛలకు హద్దే లేదు. మితి మీరిన వాంఛలు మరి పెరుగుతూ వస్తాయి. ఇదియే వామనుడు బోధించిన బోధ: 'బలిచక్రవర్తీ! కేవలము వాంఛలనే రోగమునకు తృప్తియే ఔషధము. తృప్తి లేకుండా మానవుడు ఆనందమును అందుకోలేడు. కనుక మానవునకు త్యాగము అత్యవసరము. ఎంతకాలమైనప్పటికిని, ఎన్ని సంవత్సరములు జీవించినప్పటికిని యింకా ఆశలు మితిమీరి పోతున్నవి గాని కొంతవరకైనా తగ్గించుకొనుటకు ప్రయత్నించుటలేదు.

3 దీనికే శంకరులవారు 'తృష్ణ' అని క్రొత్త పేరు పెట్టారు. తృష్ణ అనగా దాహము అని. ఏదో దాహమైనప్పుడు మనము నీరును త్రాగవచ్చు. ఈ దాహము నివారణ ఎప్పుడు? త్రాగినప్పుడు నివారణ. తిరిగి దాహము వేస్తూనే వుంటుంది. ఈ జీవితము వుండినంతవరకు దాహము వేయటము నీరు త్రాగటం మరి జరుగుతూనే వుంటుంది. ఈ దాహమొక బలమైన సంకెల. ఈ సంకెలతో మానవుని బంధించి వేస్తున్నాయి. ఇనుమైనా కొంత కాలమునకు తుప్పు పట్టి బలము తగ్గిపోవచ్చు. కాని తృష్ణ యొక్క బలము దినదినమునకు పెరుగుతూనే వస్తుంది. ఇది తగ్గిపోవుటకు వీలుకాదు.

తగదు తగదు ధనదాహము నరుడా

మంచి బుద్ధితో మానుము కోర్కెలు

203099005

కర్మ ఫలితమే కదరా విత్తము
కలిగినంతలో కనరా తృప్తిని.
హరిగోవిందా హరిగోవిందా
హరి గోవిందా అనరామందా!

వేదమునందు కూడను 'న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వమానసు' ధనము వలనగాని సంపదల వలనగాని అధికారము వలనగాని, యజ్ఞ యాగాది కర్మల వలన గాని అమృతత్వము మనకు లభ్యము కాదు. త్యాగము వలనే అమృతత్వము ప్రాప్తిస్తుంది. అని ప్రబోధించింది వేదము. త్యాగభావమును బోధించి లోకానికి యోగాన్ని అందించి భవ చింతన అనే రోగాన్ని దూరము గావించిన మహనీయులు భారతదేశమందు యుగయుగములందు అవతరిస్తూ వచ్చారు.

గురువైన శుక్రాచార్యులు అడ్డు తగిలినప్పటికిని బలిచక్రవర్తి భగవంతునకు సర్వము అర్పితము గావించుకున్నాడు. శుక్రాచార్యుడు బలి చక్రవర్తిని సమీపించి 'శిష్యా! అతడు సామాన్యుడు కాడు. శ్రీమన్నారాయణ మూర్తి. అతనికి దానమివ్వటానికి పూనుకున్నావు. నీవెంతటి అజ్ఞానివి. నీవెంతటి మూర్ఖుడవు.' అని నిందించాడు. బలిచక్రవర్తి ఆనందించి 'గురూజీ! వచ్చిన వాడు శ్రీమన్నారాయణ మూర్తి. లోకాన్నే అనుగ్రహించిన హస్తము అభయమును అనుగ్రహించిన అభయ హస్తము శ్రీమన్నారాయణ శ్రీ చక్రముతో కూడిన హస్తము దేహి అని నన్నడుగుతూ వచ్చినప్పుడు నాకు యిచ్చే భాగ్యము కంటె మరొక భాగ్యమేముంది? దేహి అన్న నారాయణ మూర్తి హస్తము క్రింద. యిచ్చేటువంటి నా హస్తము పైన. ఆహా! ఎంత అదృష్టమండను. ఇంతటి మహా భాగ్యమును నోచుకున్న నన్ను వలదని బోధిస్తున్నావా? నేనుని ఆజ్ఞను పాటించను' అని త్యాగము చేశాడు బలిచక్రవర్తి. ఇట్టి పవిత్రమైన ప్రాప్తి, ఇట్టి పవిత్రమైన అవకాశము ఏమానవునకు లభ్యమవుతుంది. ఇది ఎవరిది? అంతా తనదే. లోకములో భూదానము, గోదానము, సువర్ణదానము అన్నదానము, వస్త్ర దానము యింకా యింకా ఎన్నోరకమూలైన దానములన్నీ వుంటున్నాయి. కానీ బలి చక్రవర్తి వాటిని కాదు దానమిచ్చినది. తనకు తానే యిచ్చుకున్నాడు. పదార్థములు దానము యివ్వలేదు. తనను తాను దానము చేసుకున్నాడు భగవంతునకు. ఇదియే అర్పితము. ఈ అర్పితము చేయుటం చేతనే విష్ణువు బలి చక్రవర్తి రెండూ ఏకరూపాన్ని ధరించి పోయాయి. అదే 'బ్రహ్మవిత్ బ్రహ్మైవ భవతి'. రెండూ ఏకమై పోయాయి. ఇలాంటి మహా పవిత్రమైన త్యాగమునందు గురువుకాదు, తల్లికాదు, తండ్రికాదు అడ్డు తగులుతే భగవంతుని దివ్యయే మాత్రము విడ్చుకోనక్కర లేదని తులసీదాసు బోధించాడు. బలిచక్రవర్తి చూపాడు.

ఏ హృదయమును ఒసగితివో యీశ నాకు
ఆ హృదయము నర్పింతు మహిత మూర్తి.

పరగ పేరేమి దెత్తు మీ పాదార్పనకు
అంజలి ఘటింతు అందుకోవయ్యా నీవు.

ఏ హృదయాన్ని నాకిచ్చావో ఆ హృదయమునే నేను నీకు సమర్పిస్తున్నాను. నాది ఏమి లేదు. 'మదీయ ధనదారాది సర్వభార సమర్పణం, ఆత్మానం శేషభూతంహి రక్షమాం శరణాగతి' అన్నాడు. ఇట్టి త్యాగమూర్తులు ఆనాటినుండి భారత దేశమందు దేదీప్యమానంగా ప్రకాశిస్తూ వుండటం చేత భారతదేశము త్యాగభూమి కర్మభూమి, యోగభూమిగా రూపొందుతూ వచ్చింది.

ఈనాడు దానము, త్యాగము ఒక ఫ్యాషనుగా మారి పోయింది. ఇది ఒక వ్యాపార రంగంగా రూపొందింది. ఇంత దానమిస్తే యింత పెద్ద అక్షరాలతో పేపరు ఫ్రంటు పేజీలో పడాలి. ఆనాటి కాలమందు తనకు తానే రాజ్యమును కూడా త్యాగము చేసినప్పటికి ఎట్టి ప్రచారము లేకుండా హృదయానందాన్ని అనుభవిస్తూ వచ్చారు ఆనాటి మహనీయులు. ఇట్టి త్యాగ మార్గమందు త్యాగ భావమునందు ఎవరు అడ్డువచ్చినప్పటికి యేమాత్రము లెక్క చేయకుండా త్యాగమునకు పూనుకున్నవారు మహనీయులు. మీరాను వివాహమాడిన తరువాత కుమార భోజరాజు ఆమెకు అనేక రకములైన సదుపాయములు గావిస్తూ వచ్చాడు. కాని బాబరు వారి రాజ్యముపైన దండెత్తి పోయినప్పుడు యీ యుద్ధము లోపల ఆమె పతియైన రాణా భోజరాజు మరణించాడు. అప్పుడు మీరా తాను అనాథ అయిపోయింది. ఆమె మరది రత్నసింహుడు రాజ్యానికి వచ్చాడు. అతను మీరాను అనేక రకములుగా హింసిస్తూ వచ్చాడు. పూల బుట్టలోపల విషమయమైన సర్పమును పెట్టి అందిస్తూ వచ్చాడు. తాను త్రాగే పాలయందు జలమునందు కఠినమైన విషాన్ని యిచ్చాడు. ఆమెను ఎన్నిరకములుగానో హింసించటానికి ప్రయత్నించాడు. ఇట్టి దుష్కర్మలను భరించలేక ప్రజలే అరత్నసింహుని చంపినారు. తదుపరి అతని తమ్ముడు రాజ్యానికి వచ్చాడు విక్రమసింహుడు యితని పేరు. ఇతను యీమె మందిరమునకు పోకుండా ఎన్నిరకములైన ఆటంకములు పెట్టాలో అన్ని ఆటంకములు పెడుతూ వచ్చాడు. ఎట్టి సాధువులు ఆమె దగ్గరకు పోకుండా అరికట్టాడు. ఈ సమయమును పురస్కరించుకొని మీరా తులసీదాసునకు ఒక పెద్ద జాబు వ్రాసి పంపించింది. తులసీదాసు మీరా సమకాలికులు. నా కర్తవ్యమేమిటి? నేను యిట్టి పరిస్థితియందుంటున్నాను. గృహమును వదలటమా యింటి గౌరవమును కాపాడటమా లేక నాయొక్క ప్రాణ సమానమైన భగవంతుని నేను చేరటమా? తక్షణమే తులసీదాసు ఆమెకు జవాబునందించాడు. 'మీరా! భగవంతునకు భక్తునకు మధ్యవచ్చిన ఎవరైనా సరియే తండ్రియైనా సరియే తల్లియైనా సరియే లేక మిత్రుడైనా సరియే లేక భర్తయైనా సరియే, భార్యఅయినా సరియే, గురువైననూ సరియే త్యజించమని' చెప్పాడు.

పుట్టక పూర్వము, మరణించిన తరువాత నిరంతరము వుండినవాడు భగవంతుడు. కనుక నిత్యసత్య

గవంతుని చెందుటకై అనిత్యము అశాశ్వతమైన వ్యక్తుల యొక్క ఆటంకములు యేమాత్రము మన్నించ
న్నాడు. ఇది చూచుకుండి. 'చలోరె మన్ గంగా యమునా తీర్!' వెళ్లు ఓ మనసా! దేహాన్ని నేను యే
ు లక్ష్యము చేయను. ఈ దేహము నకు అడ్డుతగిలేది మనస్సు. ఓ మనసా నీవు ప్రయాణమై వెళ్లిపో
ా విధముగా సర్వము త్యాగము చేసి తన పెన్నిధి సన్నిధియైన కృష్ణసన్నిధిని పొందింది.

కనుక పురుషులుగాని స్త్రీలుగాని భగవంతుని పొందే నిమిత్తమై తమయొక్క సుఖమును
యొక్క స్వార్థమును స్వప్రయోజనమును త్యాగము చేసిన మహావీరులు వీరవనితలు కూడను భారత
ులందు జన్మించారు. కర్ణుడు. అతను సూర్యుని అనుగ్రహము పొందినవాడు. గురువైన శుక్రాచార్యుడు
ప్పటికిని బలిచక్రవర్తి యేమాత్రము వినక త్యాగము చేసినట్లుగానే సూర్యుడు ఎంత బోధించినప్పటి
్ణుడు వినక తన కవచ కుండలములను వలిచి దానము చేశాడు ఇంద్రునకు. సామాన్యప్రజలు కూడను
దేశమందు త్యాగభావము నింపుకున్న హృదయాలు. వివాహము జరుగుతుండగా. పీటలపైన కూర్చున్న
పరరాజులు వచ్చి రాజ్యము లో ప్రవేశించారు. వార్తను విన్నాడు. పసుపు బట్టల తోనే పీటల నుండి
డు. ఆదే సద్దులతోనే యుద్ధము లో ప్రవేశించి సింహము వలె శత్రువులను చెండాడి విజయలక్ష్మిని
ంచి ప్రాణములు కోల్పోయినాడు తానాజీ. కనుక బలిచక్రవర్తి చరిత్రను త్యాగభావముతో మనము
ంచినప్పుడు ఉచ్చరించినప్పుడు ఆచరించినప్పుడే యీ బలిచక్రవర్తి యొక్క పవిత్రమైన హృదయ
మనకు అర్థమవుతుంది గాని కేవలము విష్ణువు ఆశించినప్పుడు దానము చేశాడని సామాన్యమైన విషయ
ా తీసుకుంటే యిది దైవత్వమునకు యేమాత్రము సన్నిహితము కాదు.

హిరణ్యకశిపుడు హరిద్వేషి. అతని కుమారుడు ప్రహ్లాదుడు హరిప్రియుడు. తండ్రి అలాం
టి వాడు- కుమారుడు యిలాంటి వాడు. తిరిగి ప్రహ్లాదుని కుమారుడు మహా దుర్మార్గుడు. అతనే విరోచనుడు.
విరోచనుని కుమారుడే బలిచక్రవర్తి. ఇక్కడ కూడను తండ్రి అలాంటి వాడు కుమారుడు యిలాంటి
వాడు. ప్రహ్లాదుడు, బలిచక్రవర్తి పరమ భక్తులు. పరమ భక్తులకే యిలాంటి పరీక్షలంతా వస్తుంటాయి
భక్తులు కాని వారికి ఎట్టి పరీక్షలు వుండవు. అదే సులభమని మీరు భావించవచ్చు. పరీక్ష కలిగినవానికే
రక్ష జరుగుతుంది. పిల్లవానికి ఎంత త్వర త్వరగా పరీక్షలు జరుగుతుంటే అంత త్వరత్వరగా వున్నత స్థాయి
ి చెందుతూ వుంటాడు. పరీక్షలో ఫెయిలైన వాడు వున్న క్లాసులోనే కూర్చుంటాడు. కనుక పరీక్షలు వున్నవాడే
ఉన్నతస్థాయికి వెడుతూ వుంటారు. కనుక పరీక్షలు మనకొక రక్షగా భావించాలి. బలిచక్రవర్తి ఎన్నింటినైనా
త్యాగము చేసి భగవంతుని పొందే నిమిత్తమై అనేక రకములైన కృషి సలిపాడు. బలిచక్రవర్తి ప్రజాహితు
డు. అతని పరిపాలనయందు ప్రజలు ఎట్టి కష్టములు పొందినవారు కాదు. ప్రజల యొక్క యోగక్షేమ
ము తనయొక్క యోగక్షేమముగా భావించేవాడు బలిచక్రవర్తి. అతని పరిపాలన తాపలు చిక్కనిడు

సిరి సుభిక్షముగా వుండేది కేరళరాజ్యము. ఎప్పుడు చూచినప్పటికి పచ్చగా కళకళలాడుతు కిలకిలనవ్వుతూ వుండేది కేరళరాజ్యము. ఇప్పటికి కూడను ఆప్రకృతి సౌందర్యము మనకు కనుపిస్తూనే వుంటుంది. కేరళలో కాని దురదృష్ట వశాత్తు యీ పవిత్రమైన మహర్షుల యొక్క పవిత్రమైన మహారాజుల యొక్క చిత్రములను గుర్తించుకొనలేక కొన్ని పెడమార్గములు పట్టటం చేత కొన్ని అవస్థలకు గురికావలసి వచ్చింది. ప్రజలను విడచి బలిచక్రవర్తి వుండేటువంటి వారు కాదు. ప్రభువును వదలి ప్రజలు వుండేటువంటి వారు కాదు. ప్రజలకు ప్రభువునకు అన్యోన్య ఆశ్రయము, అవినాభావ సంబంధము. కనుకనే ప్రజలందరు ప్రార్థించగా బలిచక్రవర్తి వాగ్దానము చేశాడట. ప్రజలారా! మీరు బాధపడనక్కర లేదు. సంవత్సరమునకొక పర్యాయము వచ్చి నేను దర్శనము ఆనందము అందిస్తాను అన్నాడు. అదే ఓణం. ఈ పవిత్రమైన దినము పరిశుద్ధమైన వస్త్రములు నూతన వస్త్రములు ధరించి తళుకా చక్కగా వంటలు గావించుకొని భగవంతునికి అర్పితము గావించి యీనాడు బలిచక్రవర్తి చిహ్నములను స్మరించే నిమిత్తము ఏర్పడినది ఓణం. ఓణమనగా సరియైన అర్థము నూతనమైనది. నూతన వస్త్రములు కావచ్చు. నూతన భావములు కావచ్చు. నూతన చర్యలు కావచ్చు. నూతన క్రియలు కావచ్చు. నూతన కర్మలు కావచ్చు. పాత బుద్ధులను రోత బుద్ధులను దూరము చేసుకోవాలి. పవిత్రమైన, శుద్ధమైన బుద్ధులు అభివృద్ధి పరచుకోవాలి. అదే ప్రతిసంవత్సరము కేరళవారు ఆచరించే పవిత్రమైన పర్వదినము. కేరళ ప్రజలకు యీ ఓణం మహా పర్వదినము. దీనితో అనుభవించే ఆనందము మరొక పండుగతో అనుభవించలేరు. కాని అట్టి కేరళ ప్రజలంతా తమ రాజ్యమును తమ గృహములను వదలి యింత దూరము వచ్చి వీరు యీ పవిత్రమైన పర్వదినమును యిక్కడ అనుభవించటమంటే యిది నిజంగా విచారిస్తే ప్రతి సంవత్సరము కూడను ఏ రాష్ట్రము వారుగాని యీ విధముగా రావటం లేదు. ఒక్క కేరళ వారు మాత్రమే వచ్చి వారి పర్వదినమును పవిత్రమైన దినముగా అనుభవించి పోతున్నారు. నిజముగా యిది వీరి యొక్క అదృష్టము. ఇది భక్త ప్రపత్తులకు గొప్ప ఆదర్శము. వారి స్వగృహమును వారి స్వరాజ్యమును వదలిపెట్టి యిక్కడకు వచ్చి యీ ఆనందమును అనుభవిస్తున్నారంటే నిజంగా యిది భక్తికి చిహ్నము. వారి వారి యిండ్లయందు ఇంకా ఎన్ని రకములైన పాయసములో చేసుకుంటారు. అరటి పండ్లతో కొబ్బరితో యింకా కావలసిన తిండి పదార్థములు చేసుకుంటారు. కాని యిక్కడ ఏ సదుపాయములు లేనప్పటికిని, ఇళ్లు లేనప్పటికిని యీనాడు సుఖముగా అనుభవించవలసిన కేరళ ప్రజలు యిక్కడ యిన్ని శ్రమలకోర్చి యిన్ని విధములైన సదుపాయములు లేకపోయినప్పటికి నిజంగా వారు స్వామి కోసం ఆశిస్తున్నారంటే యిదే భక్తికి నిజమైన చిహ్నం. కేరళ ప్రజల భక్తి ప్రపత్తులు దినదినాభివృద్ధిగావించి కేరళరాజ్యమంతా కూడను పవిత్రమైన ఆదర్శవంతముగా నిరూపించాలని నేను ఆశిస్తూ ఆశీర్వదిస్తూ నా ప్రసంగాన్ని విరమిస్తున్నాను. దేశాన్ని రక్షించేది కేవలము అనేక శస్త్రులు కాదు. నిజమైన భక్తియే దేశమును రక్షిస్తుంది.

203099009

అస్త్ర శస్త్రములుగాని, ఆయుధములుగాని, సైన్యంగాని యివన్నీ దేశమును రక్షిస్తాయి అనుకుంటారు. చాలా పొర పాటు. భక్తుల హృదయము యొక్క పవిత్ర చిత్తము తో దేశాన్ని రక్షిస్తూ వుంటాయి. కనుక స్వార్థమును వీడి పరార్థమును చేపట్టి యదార్థమును దర్శించటానికి తగినకృషి చేసినవారే నిజమైన భక్తులు.

1990 సెప్టంబరు 3 వ తేదీ పూర్ణచంద్రలో భగవాన్ బాబావారిచ్చిన దివ్యోపన్యాసం